విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన **తేది.27.03.2019.**

ఇంటిలో దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.496/ 2018 సెక్షన్ 380, 411 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మండలం, రామచంద్రరావుపేట, పాములదిబ్బకు చెందిన దాసరి ఏసు రత్నం(21)పై ది.27.03.2019న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, పటమట, రామలింగేశ్వరనగర్‌కు చెందిన రేవినిశెట్టి రమాదేవి అను అమె ది.15.08.2018న రాత్రి 11.00 గంటల సమయంలో తన మెడలోని బంగారు నాంతాడును తీసి దిండుక్రింద పెట్టి పడుకుని మరుసటి రోజు ఉదయం 5.30 గంల సమయంలో లేచి ఇంటి పనులు చేసుకుంటుండగా తన భర్త గారు మెడలో నాంతాడు వేసుకోమని చెప్పి దిండు క్రింద పెట్టిన బంగారు నాంతాడును తీసి అలమారాలో పెట్టి పడుకుని ఉండగా కొంత సేపటికి రమాదేవి బంగారు నాంతాడును చూచుకొనగా కనిపించలేదు అంతట ఇంటి ప్రక్కన ఆమెతో జరిగిన సంగతి చెప్పగా ఒక వ్యక్తి మీ ఇంటిలోంచి వెళ్ళడం చూసాను అని చెప్పడం జరిగింది. పై నిందితుడు ఎవరికి అనుమానం రాకుండా ఉదయం సమయంలో ఇంటిలోకి ప్రవేసించి ఇంటిలోని బంగారు మంగళ సూత్రపు నాంతాడును దొంగిలించడం జరిగినది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘంటనపై భాదితురాలు రేవినిశెట్టి రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ ఇ.మౌలాలి గారు కేసు నమోదు చేయగా, దర్యాప్తులో భాగంగా ఎస్.ఐ శ్రీ ఎస్.ఫ్రాన్సెస్ గారు నిందితుడైన పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మండలం, రామచంద్రరావుపేట, పాములదిబ్బకు చెందిన దాసరి ఏసు రత్నం(21)ను ది.27.11.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులకు సంబంధించి నిందితుడైన పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మండలం, రామచంద్రరావుపేట, పాములదిబ్బకు చెందిన దాసరి ఏసు రత్నం(21), న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 4వ అదనపు ఛీన్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.27.03.19న నిందితునకు రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---××---